# ఆశలజండా

గోవిందరాజు సీతాదేవి

ఆరుకోట్ల తెలుగు ప్రజల రాజధానీ నగరం హైదరాబాద్‌లో కోటీశ్వరులూ వున్నారు. లక్షాధికారులూ వున్నారు. మధ్యతరగతి ప్రజలూ వున్నారు. తినతిండీ కట్టగుడ్డా వుండ నీడాలేని అతి బీదవారూ వేలూ లక్షలూ వున్నారు అందాల సుందర నగరంలో. ఆ నగరంలోని ఓ పాతబస్తీలో ఇరుకు గల్లీలో పాత అద్దె కొంపలో పాతిక సంవత్సరాలనుంచీ జీవితం కొనసాగిస్తూన్నాడు విజయరామారావు. విజయరామారావు గవర్నమెంట్ వుద్యోగి. యూడీసీ అయి పది ఏళ్లు అయినా మరో ప్రమోషన్ రాని అభాగ్యుడు. అయినా అతన్ని అందరూ 'అదృష్ట వంతుడివే' అంటారు.

అతని అదృష్టం ఏమిటయ్యా అంటే అతని భార్య వసుధ. వసుధా విజయరామారావుం పెళ్ళి పెద్దలు చేసినదే. వసుధ పదిహేనో యేట విజయరామారావు ఇంటిలో అడుగుపెట్టి ఓసారి ఇల్లంతా కలయజూసింది. రెండేరెండు ఇరుకు గదులు ఇంట్లో అత్తమామలూ ఇద్దరు ఆడబడుచులూ ఓ మరిదీ. తమ ఇల్లు చిన్నదే కానీ ఆ ఇంటికి కాస్త దూరంలో విశాలమైన రోడ్లూ ఆ రోడ్లకి ఇరువైపులా వున్న అంతస్తుల భవనాలూ వాటిలో కన్నులపండువుగా తిరుగుతూ కన్పించే శ్రీమంతుల కుటుంబాలూ ఆ భవంతుల ముందున్న విమానాల్లాంటి కార్లూ, నౌకర్లూ, చాకర్లూ అదో ప్రపంచంలా కన్పిస్తూండేది. పెళ్ళికి ముందు తను వూహించుకున్న కలలు ఆ ఇళ్ళలో వుండేవారిలా వుండేవి. కానీ విజయరామారావు ఎడం చెయ్యి పట్టుకుని పసుపు పారాణి కాళ్ళతో 'కుడికాలు ముందుగా లోపల పెట్టమ్మా' అన్న అత్తగారి మాటకి తలెత్తి చూసింది రెండుగదుల పాత కొంపని. అప్పుడే తనకల చెదిరింది. కానీ అందగాడూ మృదుభాషీ మెత్తని మనసున్నవాడూ అని తనవాళ్ళచే పొగడబడిన విజయరామారావు చేతిని ఆసరా చేసుకుని ప్రస్తుతానికి తన ఆశల జండాని మడిచి మనసులోనే దాచుకుంది.

వసుధ ఆ ఇంట్లో అంతక్రితంవున్న అందరిలో మరొకతిగా కల్సిపోవటంవల్ల విజయరామారావు జీవన శకటం సాఫీగా సాగిపోసాగింది. అత్తగారి చేతికి ఆసరా అయి ఆరు నెలలు తిరక్కుండానే ఆ ఇంట్లోని అందరికీ ఆత్మీయురాలై కూర్చుంది.

విజయరామారావు యెన్నో సంబంధాలు వెతికి ఎలాగోలా పెద్ద చెల్లి పెళ్ళి కానిచ్చాడు.

వసుధ ఓ వేలు మడిచి అనుకుంది మనసులో.

ఆఖరమ్మాయి లలిత పెళ్ళీ మరిది చదువూ అయితే

ఆ ఇద్దరి సమస్యా తీరకముందే విజయరామారావుకి ఓ అబ్బాయీ, అమ్మాయీ పుట్టారు.

'అయ్యబాబోయ్ ఇంక చాలు బాబూ చాలు' అని కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేయించేసుకుంది. మరిది విశ్వం చదువు పూర్తి అయింది. బీయస్సీ డిగ్రీ తీసుకుని యింక ఉద్యోగం వేట ప్రారంభించేశాడు.

విశ్వానికి వుద్యోగం వస్తే ఈ సంసారం ఒంటెద్దుబండి నడకలా కాక కాస్త స్పీడు అందుకుంటుంది అనుకుంది మనసులో.

ఒకరోజు రాత్రి ఈ మాటే అంది భర్తతో.

విజయరామారావు వసుధని కాస్త దగ్గరగా లాక్కున్నాడు.

"వసుధా" అన్నాడు.

"ఊ"

"నన్ను పెళ్ళి చేసుకున్నాననీ నీకు సుఖం లేదనీ అప్పుడప్పుడూ మనసులో అనుకుంటూ వుంటావు కదూ"

వసుధ మాట్లాడలేదు.

"మాట్లాడు. మనసు విప్పి చెప్పు వసుధా"

"సుఖపడాలని అందరికీ వున్నట్లే నాకూ వుంటుంది. అయితే అవి లేవని బాధపడను భవిష్యత్తుమీద నాకు చాలా ఆశ వుంది"

"ఏమిటదీ"

"నవ్వుతారు చెప్పను"

"నవ్వను చెప్పు వసుధా"నేనో పెద్ద ఆఫీసరుని అవుతాననా కార్లలో తిప్పగలననా"

"కాదు"

"మరి"

"మీ తమ్ముడికి వుద్యోగం వస్తే లలిత పెళ్ళి చేసి అత్తవారింటికి పంపిస్తే ఆ తర్వాత మీ రూ నేనూ మన పిల్లలు మీ అమ్మా నాన్నా మాత్రమే వుండచ్చుగా. అప్పుడు మీకు సంసారం తేలిక అవుతుందిగా"

విజయరామారావు చిన్నగా నవ్వాడు

"లలిత పెళ్ళి ఎలా చేయగలం"

"అప్పుచేసి చెయ్యండి విశ్వానికీ వుద్యోగం వస్తే ఆ అప్పుని చకచకా తీర్చేద్దాం"

మళ్ళీ నవ్వాడు విజయ రామా రావు.

వసుధ చిరుకోపంతో అంది. "ఎందుకలా నవ్వుతారు"

"ఏం లేదు. భవిషత్తు మీద నీకెంత నమ్మకం! ఎంత ఆశ."

"ఔను ఆశే నా ఆశ నిజం అవుతుందన్న నమ్మకం వుంది. కాదంటారా.

"నేనేమి అనను వసుధా అంతా దైవేచ్ఛ. అంతే"

"నాన్సెన్స్ మీరలా నీరసంగా మాట్లాడితే నా కొప్పం వస్తుంద"

విజయరామారావు దీర్ఘంగా నిట్టూర్చాడు

వసుధకి ఓ విషయం చెప్పాలని అన్పిస్తూన్నా మనసుని వుగ్గబట్టుకుని మౌనంగా వుండిపోయాడు వసుధ అతని కౌగిలిలో ఒదిగిపోయి

**వసుధకి అర్ధం కావటంలేదు భర్త యిలా ఎందుకున్నాడో తల్లిదండ్రులు అనుమానంగా చూడసాగారు. పెద్దకొడుకువైపు తమ్ముడి అదృష్టానికి అసూయపడటం లేదు కదా అన్న ఆలోచన వారి మనసుల్లో నిలవలేదు.**

హాయిగా నిద్రలోకి జారిపోయింది.

*    *    *

రోజులు వారాలుగా వారాలు నెలలుగా నెలలు సంవత్సరాలుగా గడిచిపోతున్నాయి. వసుధ సంసారంలో యే కొత్త మార్పు లేదు గానీ విశ్వానికి బ్యాంకులో వుద్యోగం వచ్చిందన్న వార్త ఆ ఇంటినీ ఇంట్లోని మనుషులనీ ఓ కుదుపు కుదిపింది. ఆనందంలో యెన్నెన్నో పనులు మరచి యిదే యిదే విషయం చెప్పుకోసాగారు అత్త మామలూ వసుధా లలితా. విజయరామారావు ఒక్కడే సిందు కుండలా తొణక్కుండా బెణక్కుండా వారి ఆనందంలో పాలు పంచుకోకుండా వుండిపోయాడు

వసుధకి అర్థం కావటం లేదు భర్త యిలా యెందుకున్నాడో తల్లిదండ్రులు అనుమానంగా చూడసాగారు పెద్ద కొడుకు వైపు 'తమ్ముడి అదృష్టానికి అసూయ పడటం లేదు కదా' అన్న ఆలోచన వారి మనసుల్లోకి వచ్చినా చాలా సేపు నిలవలేకపోయింది. 'ఛీ ఛీ పెద్దవాడి మనసు పెద్ద మనసు' వాళ్ళ భావాలకి వారే సిగ్గుపడిపోయారు

అన్నయ్యకి వుద్యోగం వచ్చింది. ఆ బ్యాంకులోనే పని చేసే యెవరినన్నా పరిచయం చేసుకుని నా పెళ్ళి చేస్తాడు తప్పకి చేస్తాడు అనుకుని మనసులోనే మురిసిపోసాగింది లలిత

అందరి ముఖాలు సంతోషంతో కళకళలాడిపోతున్నాయి. వసుధ వుద్యోగం ఆర్డరు తీసుకుని వస్తూన్న మరిది కోసం చిన్న గిన్నెలో పాయసం తయారు చేయసాగింది.

ఇంతలో విశ్వం రానే వచ్చాడు. తల్లిదండ్రులూ అన్నా వదినా చెల్లెలూ అభినందనలు తెలిపారు. వదిన పెట్టిన స్వీటు తినటానికి కూడా టైము లేదంటూ తన బట్టలు అన్నీ సూట్ కేస్‌లో సర్దుకుని "వెళ్ళివస్తా" నంటూ బయలుదేరాడు.

'ఎక్కడికి' తల్లీదండ్రీ ఏక కంఠంతో అడిగారు

'ఆ విషయాలన్నీ అన్నయ్య మీకు చెప్తాడు లేమ్మ' నా కోసం ఎదురు చూస్తుంటారు అంటూ వెళ్ళిపోయే చిన్న కొడుకుని చూస్తూ పెద్ద కొడుకుపై ప్రశ్నల వర్షం కురిపించారు.

"అమ్మా నాన్నా నేచెప్పేది కాస్త నిదానంగా వినండి. విశ్వం వుద్యోగాన్వేషణలో ఓ స్నేహితుడి ద్వారా బ్యాంకు మానేజర్‌ని కలిశాడట. ఆయన తన కూతుర్ని పెళ్ళాడితే వుద్యోగం యిప్పిస్తానన్నాడట. వాడు మరి ఆలోచించకుండా వారికి సరేనని తన ఆమోదం తెలిపిన తర్వాత నాకు చెప్పాడు యింక నేనేం చెప్పను. అయినా చెప్పాను.



"అమ్మకీ నాన్నకీ చెప్పి వుండాల్సింది అని" అందుకు వాడు ఏమన్నాడో తెల్సునా

'చెప్తాను. వాళ్ళు ఒప్పుకోరు. అలా అని వాళ్ళ మాటే విందాం అంటే వాళ్ళు నాకు నౌకరీ యిప్పించగలరా! కనుక ఈ విషయంలో యెవరి సలహా తీసుకోదలుచుకోలేదు అన్నయ్యా. నా ఈ నిర్ణయం మంచిదైనా చెడ్డదైనా బాధ్యత నేనే వహిస్తాను. యిప్పుడే ఈ విషయం ఇంట్లో ఎవరికీ చెప్పకు. వద్దని వారిస్తారు. ఏడిచి గోల చేస్తారు. అదంతా చూస్తే వెనక్కి అడుగు వెయ్యలేను. ముందుకు సాగలేను." అన్నాడు. యిందుకే నేను మీకు చెప్పలేదు నాన్నగారూ"

ఆ ఇంట్లో యెవరినోటా మాటరాలేదు.

'ఎంత స్వార్థపరుడు చిన్నన్న'లలిత కచ్చగా అనుకుంది.

"లలిత పెళ్ళి ఎలా చేయగలం" వసుధ మనసులో పెద్దరాయి ఏర్పడింది. తలిదండ్రులు కళ్ళ వత్తుకుంటూ వుండిపోయారు.

*　　　*　　　*

విశ్వం బ్యాంకు మానేజర్‌గారి అమ్మాయిని పెళ్ళాడి ఇల్లరికం అల్లుడై హాయిగా జీవితం సాగిస్తూన్నాడు. విజయరామారావు లలిత కోసం పెళ్ళి కొడుకుల కోసం గాలించసాగాడు. పెళ్ళి కొడుకులు వస్తూన్నారు వెడుతూన్నారు. ఈ పెళ్ళి చూపుల తతంగంలో విసిగి వేసారిపోయిన లలిత తన కాళ్ళ మీద తను నిలబడాలన్న ప్రయత్నం చేయసాగింది. తన చదువుకి వుద్యోగం రావటం కలలో మాట అని తెల్సుకుంది. అందుకే ఆ ప్రయత్నం విరమించుకుని టైపు నేర్చుకుని ఓ టైపు మిషన్ అద్దెకి తీసుకుని 'జాబ్' వర్కు చేయ సాగింది.

వదినా యివాళ నా సంపాదన పదిహేను రూపాయలు

'వదినా యివాళ పదే వచ్చాయి' అంటూ ఆడబడుచు తెస్తూన్న పదీపరకా చూసి వసుధ తనలోతను అనుకోసాగింది.

'ఈ పిల్ల ఆసరాతోనైనా ఈ ఇంటి పరిస్థితి మారితే యెంత బాగుండు' అనుకుని లలితయిచ్చే ప్రతి పైసా ఆ పిల్ల పెళ్ళికోసం వేరుగా దాచ సాగింది. నెలాఖరులో ఇంటి ఖర్చులకి యిబ్బంది అయి ఆ డబ్బు తీయకూడదు అనుకుంటూన్నా తీయక తప్పేదికాదు.

లలితకి జాబ్‌వర్కు తెచ్చిస్తూ పరిచయం అయిన ప్లీడరు గుమాస్తా గురుమూర్తి లలితని పెళ్ళి చేసుకోవటానికి యిష్టపడివచ్చి విజయరామారావుకి చెప్పాడు. విజయరామారావు సంతోషంతో ఒప్పుకున్నాడు. వసుధ మెడలోవున్న రెండు కాసుల బంగారు గొలుసు అమ్మి చెల్లెలు పెళ్ళి చాలా సింపుల్‌గా చేసి కాపురానికి పంపేశాడు.

లలిత పెళ్ళి చేయగలిగినందుకు సంబరంగానే వుంది కానీ నెలాఖరులో డబ్బు యిబ్బందిని తట్టుకోలేక గిలగిల్లాడి పోసాగింది వసుధ.

*　　　*　　　*

తన చుట్టూవున్న ప్రపంచంలోని మనుషుల జీవితాలకీ తన జీవితానికీ పోలికేలేదు. తనకే ఎందుకిలా జరుగుతోంది? అన్న ఆలోచన అనేక సార్లు వచ్చింది వసుధకి. బహుశా కాలం కల్సి రాక కావచ్చు అని సరిపుచ్చుకోసాగింది. మామ గారు పక్షవాతంతో తీసుకుని తీసుకుని విజయరామారావు ప్రావిడెంట్ ఫండ్‌లో రెండువేల వరకూ ఖర్చు చేయించి మరీ కన్ను మూశాడు.

భర్త మరణంతో అత్తగారు మరీ డీలాపడిపోయి మూగగా రోదించసాగింది. "భగవాన్ నన్ను ముందు తీసుకెళ్ళకుండా యిలా నా పసుపు కుంకుమలు తీయటం న్యాయమేనా" అని

యిలా రోజులు గడిచిపోతున్నాయి. వసుధ కూతురు పరిమళ ఒకోక్లాసూ పాస్అయి పదో తరగతిలోకి వచ్చింది. కొడుకూ అంతే

ఒకరోజు విజయరామారావు ఆఫీసునుంచి ఆనందంగా ఇంటికి వస్తూనే చెప్పాడు "అమ్మా నాకు ప్రమోషన్ వచ్చింది" అని ఆవిడ నిర్లిప్తంగానే తన ఆనందాన్ని తెలియజేసి—

"కోడలికి చెప్పునాయనా" అంది.

అప్పుడు వచ్చాడు విజయరామారావు వంటగదిలోకి వసుధ ఇదంతా వింటూనే వుంది. తెలియనట్లు నటించాలని అనుకున్నా సంతోషపు పొంగు ఆమెని మౌనంగా వుండనీయలేదు.

"వసుధా" అంటూ తన దగ్గరికి వస్తూన్న భర్తని లతలా అల్లుకుపోయింది. "యెన్నాళ్ళకి మన కష్టాలు గట్టెక్కాయండీ. యింక మనకేం ఫర్లేదు. అబ్బాయిని ఇంజనీర్ చదివిద్దాం అమ్మాయిని డాక్టర్ చేయిద్దాం. ఏమండీ యిలా చేద్దామా"

"అమ్మాయికి పెళ్ళి చేయవద్దా"

"ఒద్దు" నాలా అది ఆర్థిక పరిస్థితుల్లో నలిగిపోగూడదు. మీకు తెలియదు అది డాక్టర్ కావాలి"



## పుట్టుమచ్చ

లూసీ తన బాయ్ ఫ్రెండ్ జాన్సన్ మీద కేసు పెట్టింది.

తన కుడి మోకాలు పైన పెద్ద పుట్టుమచ్చ వుందని అందరికీ చెబుతున్నాడని అభియోగం.


"అక్కడ పుట్టుమచ్చ వుందని నీకెలా తెలుసు?" అడిగాడు లాయర్

"ఆమె కడుపులో పెరుగుతున్న బిడ్డకు తండ్రిని నేనే కాబట్టి..." చెప్పాడు జాన్సన్.

—జి గౌరీపతి (గొల్లప్రోలు)

(పోటీలో సాధారణ ప్రచురణకు స్వీకరించిన జోకు)

ఎలా ?　　—బ్నిం + శేషు





### అసహ్యం

"మీ ఆడాళ్ళందరూ కలిసినపుడు ఏం మాట్లాడుకుంటారు?" అడిగాడు శోభను, శోభనారావు

"మగవాళ్ళు మాట్లాడుకునేవే మాట్లాడుతారు" అంది శోభ

"ఛీ...అసహ్యం కదూ!" అన్నాడు శోభనాద్రరావు

—ఎస్. సుధాకరరావు (సికింద్రాబాద్)

(పోటీలో సాధారణ ప్రచురణకు స్వీకరించినజోకు)

వసుధ మనసులో ఆశల జండా యెగురుతోంది

ఒక్కనెల ఆనందంగా గిర్రున తిరిగిపోయింది

విజయరామారావు ప్రతిరోజూ వుదయం తొమ్మిదింటికే "ఆఫీసుకి ఆలశ్యం అయిపోతోంది. త్వరగా వడ్డించు" అని హడావుడి పెట్టేవాడు. ఈ రోజు భోజనానికి రాకుండా ఈజీ ఛైర్‌లో కూర్చుండిపోవటం వింతగా అన్పించి వసుధ భర్త దగ్గరగా వచ్చి అడిగింది "ఆఫీసుకి వెళ్ళరూ"

"వెళ్ళను"

'ఏం అని అడగాలని అనుకుని ఆగిపోయింది. యెప్పుడూ విశ్రాంతి తీసుకోరు ఒక్కరోజు బహుశా బద్ధకంగా వుందేమో అని

సాయంత్రం విజయరామారావుని చూసి కొడుకు ఆశ్చర్యంతో అడిగాడు. "డాడీ మీరు రిటైర్ అయ్యారుటగా" నా ఫ్రెండ్ చెప్పాడు.

విజయరామారావు వులకలేదు పలకలేదు వసుధ నెత్తిన పిడుగుపడినట్లు అయింది. పరుగున వచ్చి అంది.

"ఏమండీ అబ్బాయి చెప్పేది నిజమా"

'వూ' అన్నాడు

"నాకెందుకు చెప్పలేదు అప్పుడే మనం వైవాహిక జీవితం ప్రారంభించి అన్నేళ్ళు అయిందా! నాకలా అన్పించటంలేదే కాదు మీకు రిటైర్ అయే వయసులేదు. యిది అబద్ధం అని చెప్పండి" భర్త మోకాళ్ళమీద తలవుంచి విలపించసాగింది వసుధ

"వసుధా నిజాన్ని అబద్ధం అనుకుంటూ మనని మనం మోసం చేసుకున్నందువల్ల ఒరిగే లాభం యేమిటి. నిజాన్ని నిర్భయంగా యెదుర్కోవటం లోనే వుంది విజ్ఞత. నన్ను పెళ్ళాడిన దగ్గరనుంచీ యిలాంటి నిష్టురమైన నిజాలని యెన్నింటినో భరించావు. యిప్పుడూ అలాగే స్థైర్యంగా నిలబడు వసుధా" భార్యని దగ్గరగా తీసుకున్నాడు విజయరామారావు.

వసుధ వెక్కి వెక్కి ఏడవసాగింది.

"వసుధా వేలగా ఏమిటిది? కళ్ళు తుడుచుకో. చూడూ నాలాంటి వయసుమళ్ళిన వాళ్ళు ఉద్యోగ బాధ్యతలనుంచి మూడేళ్ళకోసం బాధపడకుండా తప్పుకుంటే మనబాబులాంటి వారికి త్వరగా ఉద్యోగాలు దొరుకుతాయి అని ఆశతో ఎదురు చూద్దాం. ఏమంటావు"

వసుధ మనసు ఎంతకీ తేలిక పడటం లేదు.

విజయరామారావుకి తెల్సు తన ఓదార్పు ఆమెకి చాలదని.

అందుకే అక్కడనుంచి లేచి వెళ్ళిపోయాడు.

* * *

వసుధ కళ్ళల్లో వత్తులు వేసుకుని ఆశగా ఎదురు చూడసాగింది తన పిల్లల భవిష్యత్తులోకి అప్పుడైనా తను ఆశలజండా ఎగురవేయగలనా? అని

*